**సంబంధాల్లో ప్రేమ ఎలా పెంచాలి?**

**ఇంటిలో సంతోషం కోసం 40 ప్రముఖ ఇస్లామీ బోధనలు**

**AIP LOGO**


**Concept & Preparation**

**SHAIK ARSHAD BASHEER UMARI MADANI**

**MBA, Pursuing Ph.D from Switzerland**

**Founder & Director – AskIslamPedia.com**


1. ఒకరినొకరు సలాం చేయాలి. **(ముస్లిం:54)**
2. వారితో కలుస్తూ ఉండాలి. **(ముస్లిం:2567)**
3. వారి వద్ద వెళ్లి కూర్చునే అలవాటు చేసుకోవాలి. **(లుఖ్మాస్:15)**
4. వారితో మాట్లాడాలి. **(ముస్లిం:2560)**
5. వారితో ప్రేమతో, దయతో మెలగాలి. **(సునస్ తిర్మిజి:1924, సహీహ్)**
6. ఒకరికొకరు బహుమానాలు ఇచ్చుకోవాలి. **(సహీహ్ అల్ జామె:3004)**
7. వారు విందుకు పిలిస్తే వెళ్ళాలి. **(ముస్లిం:2162)**
8. వారు మీ ఇంటికి అతిథులుగా వస్తే, వారిని ఆదరించాలి. **(తిర్మిజి:2485)**

9. వారిని తమ వేడుకోలులో (దుఆలో) గుర్తుంచుకోవాలి. **(ముస్లిం:2733)**

10. పెద్దవారిని గౌరవించాలి. **(సునన్ అబూ దావూద్:4943, సునన్ తిర్మిజి:1920, సహీహ్)**

11. చిన్నవారిపై దయ చూపాలి. **(సునన్ అబూ దావూద్:4943, సునన్ తిర్మిజి:1920, సహీహ్)**

12. వారి సుఖ దుఖాల్లో పాలుపంచుకోవాలి. **(సహీహ్ బుఖారీ:6951)**

13. వారికి ఏదైనా విషయంలో సహాయం అవసరమైతే వారికి సహాయం చేయాలి. **(సహీహ్ బుఖారీ:6951)**

14. ఒకరికొకరు శ్రేయోభిలాషులు కావాలి. **(సహీహ్ ముస్లిం:55)**

15. వారు సలహా కోరితే వారికి మంచి సలహా ఇవ్వాలి. **(సహీహ్ ముస్లిం:2162)**

16. ఒకరితో మరొకరు సంప్రదించుకోవాలి. **(ఆలె ఇమ్రాన్:159)**

17. ఒకరిపై మరొకరు చాడీలు చెప్పుకోరాదు. **(అల్ హుజురాత్:12)**

18. ఒకరిపై మరొకరు లాంచలాను, నిందలు వేసుకోరాదు. **(అల్ హుంజా:1)**

19. ఒకరి వెనుక వారి దోషాలు చెప్పరాదు. **(అల్ హుంజా:1)**

20. చాడీలు చెప్పరాదు. **(సహీహ్ ముస్లిం:105)**

21. తప్పుడు పేర్లు పెట్టి పిలవరాదు. **(హుజురాత్ :11)**

22. దోషాలు వెతకకూడదు. **(సునన్ అబూ దావూద్:4875)**

23. ఒకరు ఇంకొకరి సమస్యను దూరం చేయాలి. **(సునన్ అబూ దావూద్:4946, సహీహ్)**

24. ఒకరిపై మరొకరు దయ చూపాలి. **(సునన్ తిర్మిజి:1924, సహీహ్)**

25. ఇతరులను కష్టపెట్టి సంతోషించకూడదు. **(సూరా ముతఫ్ఫిఫీస్ బోధన)**

26. అధార్మిక పోలిక చేయరాదు. ఇలా చేసి ఒకరిని కింద చూపడం సరి కాదు. దీని వల్ల కృతఘ్నతా భావం ఉత్పన్నమవుతుంది. **(సహీహ్ ముస్లిం:2963)**

27. పుణ్య కార్యాల్లో తొందరపడాలి, కాని దాని సాకులో అహంకారం ప్రదర్శించరాదు. **(అల్ ముతఫ్ఫిఫీస్:26)**

28. అత్యాశ కు దూరంగా ఉండాలి. **(అల్ తకాసుర్:1)**

29. త్యాగ భావం పెంపొందించాలి. **(అల్ హుష్ర్:9)**

30. మన కన్నా ఎదుటి వారికి ప్రాధాన్యత ఇవ్వాలి. **(అల్ హుష్ర్:9)**

31. వినోదం కోసం కూడా ఎవరినీ కష్టపెట్టకూడదు. **(అల్ హుజురాత్:11)**

32. ఇతరులకు లాభం చేకూర్చే ప్రయత్నం చేయాలి. **(సహీహ్ జామె:3289, సహీహ్)**

33. సగౌరవంగా మాట్లాడాలి, మాట్లాడేటప్పుడు కఠిన వైఖరి అవలంబించకూడదు. **(ఆలె ఇమ్రాన్:159)**

34. ఒకరి వెనుక మంచిగా మాట్లాడాలి. **(తిర్మిజి:2737, సహీహ్)**

35. కోపాన్ని అదుపులో ఉంచుకోవాలి. **(సహీహ్ బుఖారీ:6116)**

36. ప్రతీకారపు భావం ఉండకూడదు. **(సహీహ్ బుఖారీ:6853)**

37. ఇతరులను చిన్న చూపు చూడకూడదు. **(సహీహ్ ముస్లిం:91)**

38. అల్లాహ్ తరువాత ఎదుటి వారికి కూడా కృతజ్ఞతలు తెలపాలి. **(సునన్ అబూ దావూద్:4811, సహీహ్)**

39. ఎవరైనా అనారోగ్యానికి గురైతే వారిని పరామర్శించాలి. **(తిర్మిజి:969, సహీహ్)**

40. ఎవరైనా మరణిస్తే వారి శవ యాత్రలో పాల్గొనాలి. **(ముస్లిం:2162)**

**❖ పరోపకారం పై దైవప్రవక్త ﷺ గారి బోధనలు**

- పరోపకారం చేయని వాడు స్వర్గంలో ప్రవేశించలేడు. **(సహీహ్ బుఖారీ:5984, ముస్లిం:2556)**
- పరోపకారానికి కావాల్సిన పాఠాలను నేర్చుకోవాలి. దీని మూలంగా పరోపకారం చేయవచ్చు. తత్కారణంగా ఇంటివారిలో ప్రేమ పెరుగుతుంది, ధనంలో వృద్ధి అవుతుంది మరియు వయసు పెరుగుతుంది. **(సహీహ్ జామె:1051)**
- ఎవరైనా బంధువు నీతో సంబంధం త్రెంచుకుంటే, నీవు అతనితో సంబంధాన్ని కలిపే ప్రయత్నం చేయాలి. ఇదే అసలైన ఉపకారం. నీతో సంబంధం త్రెంచుకున్న వారితో నీవు కూడా సంబంధం త్రెంచుకోవడం ఉపకారం అవదు. **(సహీహ్ బుఖారీ:5991)**
- ఎవరైతే ఇతరులపై దయ చూపరో, అల్లాహ్ వారిపై దయ చూపడు. **(సహీహ్ బుఖారీ:7376, సహీహ్ ముస్లిం:2319)**

**నోట్** : ఇబ్నె ఖయ్యిం రహిమహుల్లాహ్ గారు ఇలా అన్నారు : “హక్కులు నెరవేర్చడంలో నాలుగు రకాల వ్యాధులు సమస్యలు సృష్టిస్తాయి : అహంభావము, అసూయ, కోపం మరియు మనోవాంఛలు. ఈ రోగాలు అన్ని రకాల చెడులకు

మూలం. వీటికి ఎంతగా దూరంగా ఉంటే జీవితం అంత శాంతిపూర్వకంగా గడుస్తుంది.

**సువర్ణమైన వచనాలు :** మీరు కూర్చున్న చోట నుండి లేస్తే, మీ సువాసన ఘుమ ఘుమ లాడాలి. పువ్వును కోశాక కూడా సువాసన ఎలా మిగిలి ఉంటుందో అలా. చెడు వ్యక్తి ఉదాహరణ ఎలాంటిదంటే మలినాన్ని తీశాక కూడా దాని దుర్వాసన వస్తూ ఉంటుంది. మనము సువాసన వెదజల్లే వారిగా ఉండాలి, దుర్వాసన వెదజల్లే వారిగా కాదు.

**నోట్ :** ఈ బ్రోచర్ లో 40 బోధనలు ఉన్నాయి. ------------------ దీనిని కంపోజింగ్ చేసిన షేఖ్ అబ్దుల్లాహ్ ఉమరీ గారు మరియు ఈ పుణ్య కార్యంలో భాగం తీసుకున్న అందరికీ, నేను మనస్పూర్తిగా కృతజ్ఞతలు తెలుపుతున్నాను మరియు వారి కోసం దుఆ చేస్తున్నాను. ఈ పుణ్య కార్యంలో పాలుపంచుకున్న ప్రతి ఒక్కరికీ అల్లాహ్ ఉన్నత ప్రతిఫలం ప్రసాదించుగాక.